

నల్వంకల దూరదూరాన పర్వతాలపై పర్వతాలు సంధ్యా సూర్యరశ్మిలో సుందరంగా కన్పిస్తున్నాయి. వృక్షలతాదుల దళాలు ధగధగలాడుతున్నాయి. నివాసాలు చేరుతూన్న పక్షుల కలకల నినాదాలు నది కెరటాల గలగలలతో పందెం వేస్తున్నాయి. నది ఒడ్డున భద్రపురంలో కొండపై తెల్ల రాతితో కట్టబడిన జనార్దన స్వామి ఆలయం ఆ ఎండలో శోభాయమానంగా కన్పిస్తున్నది.

సాంధ్య వాయువు మెల్ల మెల్లగా నదీ వక్షస్థలం మీదుగా పయనించుతున్నది. సూర్యబింబం క్రమక్రమంగా దిగంతాలలోనికి క్రుంకుతున్నది. సంధ్యాకాశం కుంకుమవర్ణవస్త్రం ధరించింది. అందమైన ఆ ప్రకృతిరేఖలను పత్రంపై పదిల పరిచి సుధాకర్ తలెత్తి చూసేసరికి మెల్లగా అంబరమంతా సుధావర్షం కురిపించే చంద్రుడు అప్పుడే పైకి ప్రాకుతున్నాడు. నదికి ఇరు వంకల నున్న సాంద్రనీల వృక్షాల నీడలు నదిపై దట్టంగా పరచుకుంటున్నాయి. నదిలో అక్కడక్కడ ఒకటి రెండు పడవలు తేలియాడుతున్నాయి. నదీతీరానవున్న భద్రపురం దీపాలతో కళకళలాడుతున్నది.

పడవ అప్పుడే నదీగర్భాన్ని వదిలి ఒడ్డుకు చేర ప్రయత్నిస్తున్నది. వల్లెపదం పాడుకుంటున్న పడవ సరంగు తెరచాప దించి మెల్లగా వచ్చి సుధాకర్ దగ్గర కూర్చున్నాడు.

"అయితే బాబూ, తమరు ఊరికి కొత్తా? ఎప్పుడూ సూసిన గేపకం లేదు" అని ప్రశ్నించాడు. చిరునవ్వుతో ఔనన్నట్లు తల ఊపాడు సుధాకర్.

"అయితే ఇంతదాక తమరు గీత్తున్నయ్యేటి బాబూ?"

అదే చిరునవ్వుతో సమాధాన మిచ్చాడు సుధాకర్, "బొమ్మలు" అని. అంతకంటె చెప్పినా ఆ పల్లెటూరి పడవ సరంగుకు అర్థం కాదని అతడి ఊహ. కాని ముసిలాడు ఘటికుడు.

"మడుసుల పటాలు కూడా గియ్యగలరా, బాబూ, మీరు?"

"గిస్తాను!" సరంగు కుతూహలం సుధాకరుని ముగ్ధుణ్ణి చేసింది.

"బాబూ! అయితే తమరు జమీందారు బాబు ఇంటి కెళ్తుండారు. నాకు తెల్సు."

సుధాకర్ వింతగా పెట్టాడు ముఖం. 'కొంప దీసి పిచ్చివాడు కాదుగదా!' అనుకున్నాడు.

"ఏం బాబు? ఎట్లా చెప్పాననుకొంటున్నారా? మాయాదేవిగారి బొమ్మ గియ్యటానికొచ్చారు కదూ?"

"మాయాదేవా!" ఆశ్చర్యపోయాడు సుధాకర్. "అసలీ ఊరే నే నెరుగను. పట్నం పోతున్నాను. ఎవరి గురించో అడుగుతున్నావు నువ్వు."

"అట్లాగా బాబూ! నాకు తెలీదు లెండి. మా జమీందారు బాబు రాణీగారి బొమ్మ గీయించాలని చూస్తున్నారు. కాని ఎక్కడా దొరకటం

*తీరని కోరికకు ఉన్న బలం గొప్పది. బ్రతికి ఉండగా తీరకపోతే చచ్చి సాధిస్తారంటారు, మరి. ఏమైనా పర పురుషుని కంటపడకుండా బ్రతికిన నారీమణి రూపం యథాతథంగా చిత్రించాడంటే నమ్మడం ఎలా?*

లేదు. మీరుగాని అందుకొచ్చారేమో అనుకున్నాను."

"దొరకక పోవడమేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్.

"ప్చ్, అదోక కథ బాబూ. ఆ యమ్మ పేరు మాయాదేవి. అందాల బొమ్మ. గొప్ప గుణవతి. జమీందారు బాబుకు తగిన ఇల్లాలని అందరూ మురిసిపోయేరు. ఆ మురిపెం మృత్యుదేవత చూడలేకపోయింది. తిరుపతి ఎల్తుంటే దారిలో కారు బోల్తాపడి ఆ తల్లి అక్కడికక్కడ చచ్చిపోయింది. మంచోరుని దేవుడు తొందరగా పిల్చుకు పోతాడట! నిండా పాతికేళ్లైనా లేవు!" కళ్ళు తుడుచుకున్నాడు సరంగు.


"పాపం!" సానుభూతి చూపాడు శ్రోత.

"ఎందరెందరొచ్చినా యేసిన బొమ్మ జమీందారు బాబుకు నచ్చటం లేదు. సొచ్చాతూ ఆ యమ్మ నిలబడినట్లే యేసేవోరు కావాలట. ఆ తల్లి లేదన్న బెంగ ఒకటీ, బొమ్మయినా లేదని బాధ ఒకటీ ఆ బాబుకు. దివాణమందర్నీ, పెజలందర్నీ పేణంగా చూచేది. ఎవుర్నీ నొప్పించని తల్లి ధర్మసంతన్యాయం చేసిపోయింది."

తలపంకించాడు సుధాకర్. అంతలో పడవ ఒడ్డు చేరింది.

"వస్తాను తాతా" అంటూ దిగి నడక సాగించాడు సుధాకర్.

రాత్రి సుమారు ఏడు గంటలై ఉంటుంది. పల్లెటూరు కావడంవల్ల అప్పుడే సద్దు మణుగుతున్నది. పొలాల నుంచి తిరిగివస్తూన్న ఏడెనమం





త్వరత్వరగా వెళ్లబోతున్న అతడు, "బాబూ! ఈ రైలు ఎటు పోతుంది?" అనడుగుతూన్న స్త్రీ కంఠం వినిపించి, ఆగి, వెనుదిరిగి చూచాడు. కళ్లు మిరుమిట్లు గొల్పించే ఆ సౌందర్యాన్ని చూచి వెంటనే నేత్రాలు వాటంతటవే క్రిందికి వాలిపోయాయి. "ఇలా పట్నం మీదుగా పోతుంది" అని చెబుతూండగానే రైలు ఒక్కసారి కూతవేసి బయల్దేరింది. అది పల్లెటూరు; ఆక్సేసేపాగవు రైళ్ళు. ఆ స్త్రీ ఆటంకంవల్ల ఆరైలు దాటిపోయింది సుధాకర్‌కు. అన్నిమైళ్ళు నడిచినా లేవిది, రైలు అందకపోయేసరికి మాత్రం అలసట, నీరసం ఆవరించేశాయి. మళ్లీ మరునటి రాత్రికి కాని తను వెళ్లే బండి లేదు. మెయిలూ, ఎక్స్‌ప్రెస్సూ, అసలక్కడ ఆగవు. అదేమో దిక్కూమొక్కూ లేని శుద్ధ పల్లెటూరి స్టేషను. భోజనంకాదు సరికదా, ఒక్క పోడాకు కూడా గతిఉండదు. 'ఇంతకూ ఎవరీ స్త్రీ?' అనుకొంటూ ప్రక్కకుచూచాడు. ఆమె లేదక్కడ.

## కోడూరి కౌసల్యాదేవి

చేసేదిలేక ఉస్సురంటూ వెనుదిరిగాడు. తిరిగి నడిచి నడిచి ఛత్రపురం చేరేసరికి పదకొండైంది. 'ఈ పల్లెటూళ్లో మాత్రం, కాస్త ఏదైనా కడుపు నింపగల దుకాణం ఉంటుందా ఈ రాత్రి వేళ? కనీసం ఈ రాత్రికి ఆశ్రయమైనా దొరికితే బాగుండును' అనుకొంటూ పొలాల నుంచి ఊళ్లోకి వస్తూన్న గడ్డిబళ్లను ఆపు చేశాడు. "పొరుగూరి వాడిని. ఈ రాత్రికి ఎక్కడైనా కాస్త చోటుదొరుకుతుందా?" అనడిగాడు.

"దానికేం బాబూ? కాస్త చోటుకుభాగ్యమా? ఎక్కడైనా వుందమ్మ" అన్నాడు ఒకతడు.

"తమరెవరో మంచింటోరు లాగున్నారు. అక్కడా ఇక్కడా ఎందుకు? జమీందారు బాబు గొప్పదాత! దివాణంలో ఎప్పుడూ అన్నదానం దండిగా జరుగుతుంటుంది. అక్కడికే ఎళ్లండి. మర్యాదగా చూస్తారు."

"ఇల్లు గుర్తు చెప్పగలరా?"

"అదిగో. ఆ ప్రక్క తోటలో కన్పించే మేడే బాబూ. ఎళ్లండి."

తటపటాయిస్తూ నిల్చున్నాడు సుధాకర్.

"అనుమానమొద్దుబాబూ. ఆ మేడ అలా గుందనా? ఆ తల్లి ఉన్నప్పుడెంత వైభోగంగా

డుగురు రైతులు తప్ప ఎవ్వరూ తారస పడలేదు. ఊరికి ఓ చివర పెద్ద, తోటలో ఒక మేడ పొలాల మధ్యగా ఉంది. దీపాలు లేకుండా, చుట్టూ జడలల్లుకుపోయినట్లున్న చెట్లతో ఒక విధమైన భయోత్పాతం కలిగిస్తున్నది. 'పాపం! ఇదేనేమో జమీందారు మేడ! కళాకాంతులు లేకుండాఉంది.' సానుభూతి దలుస్తూ దాటిపోయాడు. ఒక ఏడెనిమిది అడుగులు వేసి పొలిమేరలు దాటాడో లేదో—ఎందుకో అకారణంగా శరీరం జలదరించింది. అడుగుముందుకు వెయ్యలేకపోయాడు. 'పాపం! అమితంగా ప్రేమించిన భార్య వియోగమే గాక ఆమె చిత్రమైనా లేక ఎంత బాధ పడుతున్నాడో జమీందారు! విషయం తెలిసీ, చిత్రకళా నిపుణుడినై ఉండీ ఇలా వెళ్లిపోవడం న్యాయమేనా? భావ్యం కాదు' అనుకుంటూ వెనుకకు రెండడుగులు వేశాడు. 'కాని వెళ్లితే ఏమనుకుంటారు? అంతటి జమీందారు నాతో మాట్లాడుతాడా? అయినా ఒక పడవవాడి మాట వాధారంగా జేసుకొని ప్రవర్తించడ మేమిటి? అందులో యథార్థమెంతో?' అనిపించి మళ్లీ ముందుకు సాగిపోయాడు.

అలా ద్వైధీభావాలతో రెండు మైళ్ళు నడిచి రైల్వే స్టేషను జేరుకొనేసరికి రైలు సిద్ధంగా ప్లాట్‌ఫారంపై నిలిచిఉంది. టికెట్టుకోసం

ఉండేది! ఎప్పుడూ దీపావళిలాగే. అసలు దీపం తీసేవారా? తలుపు వేసేవారా? ఎప్పుడూ వంటలు వండుతూనే ఉండేవారు.'' నిట్టూర్చాడు ఆ బండి అబ్బి.

''తప్పకవెళ్తాను!'' స్థిర నిశ్చయంతో వడివడిగా ముందుకు నడిచాడు సుధాకర్, 'అంత ఉత్తము రాలు కాబోలు ఆ జమీందారిణి! చనిపోయినా శాశ్వతంగా జీవించే ఉంది, తన ప్రజల మనసు లలో!' అనుకొంటూ.

చీకటిరాత్రి! దూరాన బళ్ళ చక్రాల శబ్దం, ఎద్దు గంటల సవ్వడీ మినహా మరే సందడీలేదు. గంభీర నిశ్శబ్దం ఆవరించింది. కుక్కల అరుపులు భయంకరంగా వినిపిస్తున్నాయి. ఆకాశం మేఘాచ్ఛాదితమై తారకలను లోకం దృష్టినుంచి మరుగు పరిచింది. మధ్య మధ్య మెరిసే మెరుపుల కాంతిలో భూతాల లాటి చెట్లు కన్పించి

# మాయ

కలవర పెడుతున్నాయి.

గేటు దగ్గర కొంతసేపు నిలబడ్డాడు సుధాకర్ ఆలోచిస్తూ. ఎలా పిలవాలో తెలియడం లేదు. భవనంలో ఎక్కడా వెలుతురు లేదు. అలికిడి లేదు. అంతలో దేవుడు దయదలచినట్లు "ఎవ రూ?" అనే సన్నని కంఠం విన్పించడం, అవెంటనే గేటు తెరుచుకోవడం జరిగాయి. సుధాకర్‌గుండె గుభిల్లుమంది. కఠినత్వం మిళితమైన తీయని కంఠం అది. స్త్రీ కంఠం!

"నా పేరు సుధాకర్. ఈ రాత్రి అతిథిగా వచ్చాను" అన్నాడు తడబడుతూ, ఆ వ్యక్తిని పరీక్షగా చూడ ప్రయత్నిస్తూ. ఒక్క మెరుపు మెరిసింది. కనులు జిగేలు మన్నాయి. ఆ తటిల్లతకా, తటిల్లతను మించి మెరుస్తున్న తన్వంగిని చూచా?

''రండి లోపలకు.'' మృదువుగా ఆహ్వానించింది.

''జమీందారు గారు.... '' అర్థోక్తితో ఆపేసి అలాగే నిల్చున్నాడు కదలక.

''ఊళ్లో లేరు. అయినా తమకు గౌరవ లోపం జరుగదు. రండి.''

మరో మెరుపు! వెన్నంటి పెళపెళ ఉరుము, ఎక్కడో పిడుగు పడిన శబ్దం! ఆ వెనుకనే హోరుగాలితో చెలరేగిన వాన! ఎందుకో సుధాకర్‌ను ఎన్నడూ లేని భయసంకోచాలావహించాయి. భవనం వైపుగా సాగిపోతున్న ఆమెను మౌనంగా అనుసరించాడు. ఇంచుమించు ఫర్లాంగు మేర ఉన్న ఆవరణంతా నడిచి మేడ వరండా మెట్లెక్కుతూ ''రండి!'' అని వెను దిరిగింది. మౌనంగా అనుసరిస్తున్న సుధాకర్ ఆలోచనలు పరి పరివిధాల పోతున్నాయి. 'భయంకరంగా, నిర్జనంగా ఉన్న యింత పెద్ద తోటలో ఈ సమయంలో ఈ స్త్రీ ఒంటరిగా ఎందుకు తిరుగుతున్నట్టు? అయినా జమీందారీ కుటుంబాల సరదాలెలా ఉంటాయో మరి!నా కెందుకు?' లోలోనే తర్కించుకు నవ్వుకొంటూ ఆమె వెనుక అడుగులు వేస్తున్నాడు. ఎంత వడిగా నడిచినా ఆమె నడక నందుకోలేకుండా ఉన్నాడు.

రెండంతస్థులు దాటి మూడవ అంతస్థులోకి తీసుకువెళ్లింది ఆ స్త్రీ, సుధాకర్‌ను. వరండాలలో నౌకర్లు నిద్రపోతున్నారు. ఎవరికీ మెలకువ రాలేదు. ఆమె లేపలేదు. ఎక్కడో లోపలి గదులలో ఒకటి రెండు దీపాలు వెలుగుతున్నాయి. సాక్షాత్తూ లంకంత మేడ!

ఒక గది తెరిచి ''ఉండండి. ఇప్పుడే వస్తాను'' అంటూ వెళ్లిపోయింది. 'ఎంత వేగం ఆ నడక!' ఆశ్చర్యపోతూ నిలబడిన అతడు దీపంతో తిరిగి వస్తున్న ఆమెను చూచి మరింత ఆశ్చర్యపోతూ స్థాణువైపోయాడు. 'ఆమె! రైల్వే స్టేషన్‌లో తనను పలుక రించిన స్త్రీ! పాలనురుగు వంటి శ్వేత వస్త్రాలు, వాని ధవళతను ధిక్కరిస్తున్న శరీర కాంతి! సిగనిండుగా మల్లె పూలు!'

''ఇందులో ఉండవచ్చు మీరు.'' దీపం గదిలో ఉంచి వెళ్లిపోయి తిరిగి అయిదు నిమిషాలలో వచ్చింది. ఒక చేతిలో తినుబండారాల పళ్లెం, మరో చేతిలో వెండి మరచెంబుతో నీళ్లు!

''అక్కడే నిల్చున్నారు. కూర్చోండి. తీసుకోండి'' అంది పళ్లెరం బల్లపై ఉంచుతూ.

మౌనంగా ఆమె చెప్పినట్లు చెయ్యసాగాడు. రసగుల్లా, మైసూర్‌పాక్, మోహన్‌బాగ్, చాల రుచిగా ఉన్నాయి.గదంతా పరీక్ష చేస్తూ తింటూన్న అతడు కొంచెం ఆశ్చర్య పోయాడు. నిండా బూజులు. సామగ్రి అంతా దుమ్ము కొట్టుకు పోయి ఉంది. నేలంతా అడుగు మందాన దుమ్ము. గోడమూలల పెద్ద సాలెగూళ్లు భయంకరంగా కన్పిస్తున్నాయి. ఒక వ్యక్తి దర్పంగా ఏలోటూ


మీ అలంకారపుసతకు




నీపా
టాయిలెట్ పౌడరు
హేర్ ఆయిల్
ఎ. కె. ఎస్. & కంపెనీ.
అడయార్, మద్రాసు-20
EP AKS 2

ఫోను: 1259 గ్రామ్సు: ప్రెసిషన్

దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)

మైకో-బాష్ సర్వీస ఏజెంట్సు

గోపాలరెడ్డి రోడ్ :: విజయవాడ-2.

| | | |
|---|---|---|
| పెర్కిన్సు | ఫోర్డుసన్ | పెట్టర్ |
| వెంటి | ఫెర్గూసన్ | లిష్టర్ |
| లే.లెండ్ | డేవిడ్ బ్రౌన్ | సిడ్లీ |
| మెడోస్ | హైలారప్ | నేషనల్ |

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల ఎంపులు పవర్ కేలిబ్రేషన్, అరుగుదల తక్కువగా ఉన్న పాత నాజిల్సు రీ కండిషనింగ్, ఆధునిక యంత్రములపై అనుభవముకల పనివారిచే ఆటోమొబైల్ ఇంజనీరు పర్యవేక్షణ క్రింద సకాలములో చేయబడును.

మైకో-బాష్ ఎలిమెంట్సు, నాజిల్సు, ఫిల్టర్సు మావద్ద సరసమైన ధరలకు లభించును.

లేకుండా గడిపివెయ్యవచ్చు ఆ గదిలో. కాని దీర్ఘకాలంనుంచీ మనుషులు మసలకుండా ఇవ్వాళే తాళం తీసినట్లుంది.

"ఏమిటలా చూస్తున్నారు?"

ఆ ప్రశ్నకు ఉలిక్కిపడి ఆమె వైపు దృష్టి తిప్పాడు సుధాకర్. ఏమిటా చూపులంత తీక్ష్ణంగా ఉన్నాయి? ఆ కంఠంలో ఆ తీవ్రత ఏమిటి? కాని ఎంత సౌందర్యవతి! ఏమౌతుందో జమీందారు గారికి? పాలలో కడిగిన ముత్యంలాగా ఎంతందంగా ఉంది!

"జమీందారుగారొచ్చే వరకూ మరి నేను...." ఎందుకో అతడికి మాట తడబడుతున్నది. బహుశః స్త్రీలతో అంత చనువుగా మాట్లాడటం అలవాటు లేక కావచ్చు, అందులోనూ ఇది జమీందార్ల ఇల్లు!

"జమీందారుగార్ని కలుసుకోవాలా? మాయాదేవి చిత్రం వెయ్యడాని కొచ్చారను కుంటాను?"

"మాయాదేవిగారా?"

"అవును. స్వర్గస్థురాలైన జమీందారిణి."

అదే కఠిన స్వరం.

"అందుకే వచ్చాను. నేను చిత్రకారుడినని మీ కెలా తెలుసును?" ఆశ్చర్యంగా అడిగాడు తడబాటు విస్మరించి.

ఈసారి తడబడటం ఆమె వంతైంది. "ఏమో అలా అనిపించింది" అంది నవ్వుతూ.

ఆ నవ్వుకూడా అంత కఠినంగా ఉందేమిటి!

"ఈ మధ్య జమీందారుగారు చిత్రకారులకోసం చూస్తున్నారు. ఎవరెవరో వస్తున్నారు. మీరు కూడా అలాగే కావచ్చని ఊహించాను."

"ఓహో! జమీందార్లు కాదూ మరి! వారికి చాలా ఫోటో లిదివరకే ఉండి ఉండాలి?"

సమాధానంగా ఖంగుమంది ఆ స్త్రీ కంఠస్వరం. "మాయాదేవి ఒక జమీందారుపుత్రిక. మరో జమీందారు భార్య. ఘోషా స్త్రీ!"

కఠినమైన ఆ జవాబుకు కలవర పడ్డాడు సుధాకర్. "చిత్తం. క్షమించండి."

"జమీందారుగారు రెండు రోజులలో వస్తారు. అంతవరకు మీ రిక్కడ ఉండవచ్చు. నౌకర్లు మీకేం కావాలో చూస్తారు." కూర్చున్న చోటు నుంచి లేచిందా స్త్రీ.


"పోనీ, మళ్లా వస్తానండి. రెండు రోజులు ఊరికే కూర్చోవడమా?"

"ఏం? తోచదా? పోనీ అంతవరకు నా చిత్రం వెయ్యండి. గీసేవాళ్ల చేతులూ, వ్రాసేవాళ్ల చేతులూ ఊరుకోవటం కదూ?"

చకితుడై చూచాడతడు. 'నిజమే. చిత్రకారుని కుంచెను చకచకా నడపగల సౌందర్యవతి అని తనకు చూడగానే అనిపించింది. కాని ఎవరో ఈమె! ఒంటిపై ఒక్క నగకూడా లేదు. బహుశః దాసీయేమో! జమీందార్ల యింటి పరిచారికలు కూడా ఇంత అందంగా ఉంటారు కాబోలు!'

"ఎక్కడికో ప్రయాణంపై వెళ్లుతున్నారు కదూ? ఇక్కడికే వచ్చానని అబద్ధాలాడుతారేం?"

ఆలోచనలలో ఉన్న అతడు అదిరిపడ్డాడు.



నర్తకులు (శిల్పం)     ప్రతిచిత్రం—ఎస్. వి. రామారావు (మద్రాసు-2)

తన సందేహం తీర్చుకోగల అవకాశమూ చిక్కిందని కొంచెం సంతోషించాడు.

"మీరు స్టేషన్‌నుండి నా కంటె చాల ముందుగా వచ్చేసినట్లున్నారే? ఎలా వచ్చారు?"

"మీరు నడిచి వచ్చారు!"

అంతేకాని తనెలావచ్చిందీ చెప్పలేదు. బహుశః ఏ కారుమీదైనా వచ్చిందేమో? అతడిని ఆలోచనలలో వదిలేసి ఆమె సుడిగాలిలా వెళ్లిపోయింది.

'హమ్మయ్య!' తేలికగా ఊపిరి పీల్చుకున్నాడు సుధాకర్. ఎందువల్లనో ఆమె వెళ్లిపోయాక ఎండలోనుంచి నీడకు వచ్చినంత సుఖంగాఉంది. పై ఉత్తరీయం తీసి స్టాండుకు తగిలించి దీపం హెచ్చించి పైన తగిలించాడు. మూసిఉన్న కిటికీల తలుపులు తియ్యడానికి కొంత ప్రయత్నం చెయ్యవలసి వచ్చింది. బయట చీకటి భయంకరంగా తాండవ మాడుతున్నది. మెల్లగా తన సూట్‌కేస్ తెరిచి సరకులు తీసుకోసాగాడు.

అప్పటినుండి తెల్లవారుఝాము మూడు గంటల వరకు తదేక ధ్యానంతో చిత్రంగీసిన సుధాకర్ అలసటగా వెనుదిరిగి వచ్చి ప్రక్కపై వాలుతూ ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు. గుమ్మం దగ్గర నిలువునా ఆమె!

"ఏదో చిత్రం గీస్తున్నారే! నాదేనా?"

"అవును. గియ్యమన్నారుగా? కాని మీరు లోపలి కెలా వచ్చారు? ఇంతరాత్రివేళ ఇంకా నిద్రపోలేదూ?"

"ఏమైనా కావాలేమోనని వచ్చాను. మీరు లోపల గడియవెయ్యలేదుగా?" అంటూ వెళ్లిపోయింది. కాని గడియపెట్టినట్టు అతడికి బాగా గుర్తు!

మర్నాడు ఉదయం సుధాకర్ మెలకువ వచ్చాక కొద్దిసేపలాగే పడుకొని ఎదురుచూచాడు, తన కోసం ఎవరైనా నౌకర్లు వస్తారేమోనని. కాని పావుగంట గడిచినా ఎవ్వరూ రాలేదు. అసలా ఆంతస్తులో అలికిడేలేదు. కాకుల అరపులు, పక్షుల కిలకిలలు అంతకంతకూ అధికమవుతున్నాయి. క్రిందిభాగంలోను, ఆవరణలోను మనుష్యులు తిరుగుతున్న సవ్వడీ, అస్పష్టంగా మాటలూ వినవస్తున్నాయి. భాస్కరుడు ఆకాశంలో పైకెగ బ్రాకుతున్నాడు.

విసిగి ప్రక్కపైనుంచి లేచి వెళ్లాడు సుధాకర్. ఆ పొడుగైన వరండాలూ, హాలూ అన్నీ తిరిగి తిరిగి మెట్లెక్కడున్నాయో వెతుక్కోవడమే గగనమైంది. రాత్రి చీకటిలో రావడం వల్ల గుర్తులేదు. ఛ. ఎంత గలీజుగా ఉంది? ఎందరు నౌకర్లుంటేనేం? ఇల్లాలు లేని ఇల్లు!

మెట్లుదిగి వస్తున్న సుధాకర్‌ను క్రింది వరండాలో ఉన్న నౌకర్లూ, గుమాస్తా అలాగే గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయారు, ఏ మానవాతీత వ్యక్తినో, వింత జంతువునో చూచినట్లు. రాత్రి తన రాక వారికి తెలియక అలా చూస్తున్నారని భావించిన సుధాకర్ దగ్గరగా వెళ్లి తనను తెలియపరుచుకున్నాడు.

గుమాస్తా మర్యాదగా నమస్కరించాడు. కాని అనుమానపు దృష్టులు అలాగే ఉన్నాయి.

"ఏమలా చూస్తారు?" ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్.

"తమకు రాత్రి గేటు తీసినవా రెవరండి?" వినయంగా ప్రశ్నించాడు గుమాస్తా.

"ఆమె ఎవరో నాకు తెలియదు." సందిగ్ధంగా సమాధానమిచ్చాడు సుధాకర్.

"అయితే వంటామె, లేక దాసీల్లో ఎవరో. మూర్ఖులు. వాళ్లకు తెలియదు లెండి" అంటూ "అప్పన్నా, పైన అయ్యగారి సామానూ అవి

ఎక్కడున్నారెమో చూసి క్రింది అంతస్తులోకి మార్చు'' అని ఆర్డరు జారీచేశాడు నౌకరుకు.

''ఏమండీ, ఆ అభ్యంతరం? అక్కడ నాకేం కష్టంగా లేదు.''

''అదికాదండీ''. తటతటపటాయిస్తూ తల తడుముకున్నాడు గుమాస్తా.

''చెప్పండి.''

''ఆ రోజులలో ఆ మూడవ అంతస్తు అంతా జమీందారిణిగారికోసం ప్రత్యేకించారు జమీందారు గారు. ఆయన దివాణంలో ఉన్నంతసేపూ మాయాదేవిగారితో పైన గదులలోనే గడిపే వారు. కాని అమ్మగారిని అకాల మృత్యువు పట్టుకుపోయింది. అయ్యగారిని విరక్తి ఆవరించింది. ఈ ప్రపంచంలో ఇంకెవరూ మాయాదేవిగారితో సరిపోరనీ, ఆమె నివసించిన గదులలో అడుగుపెట్టే అర్హత లేదనీ వానినలాగే విడిచిపెట్టారు. మాయాదేవిగారి మరణంనాడు మూసిన తలుపులు మళ్ళీ తెరువలేదు. మరి రాత్రి మిమ్ముల నక్కడికు తీసుకెళ్ళినవారెవరో ఆశ్చర్యంగానే ఉంది.''

సుధాకర్ కూడా ఆశ్చర్యపోయాడు. ''నాకు తెలియక ఆవిడ మాటప్రకారం ఆ గదిలో బస చేశాను. మీ కందరికీ కష్టం కలిగించినందుకు విచారిస్తున్నాను'' అన్నాడు తలవాల్చి సిగ్గు పడుతూ.

''దానికేమండీ? అయ్యగారి కిష్టంలేకకాని మరే కారణమూ లేదు. ఇంటినిండా బంధువు లుండడం వల్ల ఖాళీలేక పరిచారిక లెవరైనా సాహసించారేమో! ఇప్పుడు మార్చేస్తాంగా?''

''ఒక్క మనవి. జమీందారుగారూళ్ళో లేరని చెప్పారామె నాకు?''

''అవునండీ. ఐయితే?''

''వారు వచ్చి ఆజ్ఞ ఇచ్చే వరకూ నేను వట్టినే ఉండడమెందుకని రాత్రే ఒక చిత్రం వెయ్యడం ప్రారంభించాను. కదిపితే అది పాడైపోతుంది.''

అందరూ ముఖముఖాలు చూచుకున్నారు.

''ఏరెలాగండి? జమీందారు బాబు ఉగ్రులై పోతారు.''

ఒక్కక్షణం ఆలోచించాడు సుధాకర్. ''వారు చాలా సౌమ్యులని విన్నాను నేను. స్వయంగా విన్నవించుకుంటాను.''

''మరి మీ ఇష్టం.'' అయిష్టంగానే అంగీకరించాడు గుమాస్తా, సుధాకర్‌కు ప్రత్యేకం ఒక నౌకర్ని కేటాయించి వెళ్ళిపోయాడు ఆయన.

అతడి స్నానానికి నీళ్ళు తోడుతూ, కాఫీ ఫలహారాలిస్తూ అనేక సంగతులు చెప్పాడు నౌకరు. 'మాయాదేవి అపురూప సౌందర్యవతి, విద్యావతి, గుణవతి. ఆమెను పోగొట్టుకున్న జమీందారు యమయాతన అనుభవిస్తున్నాడు. ఆమె బ్రతికున్న రోజులలో దివాణం కళకళ లాడుతూ ఉండేది. నౌకర్లనూ, జమీ ప్రజలనూ బిడ్డల మాదిరిగా చూచుకొనే ఆమె మరణానికి జమీందారే కాదు, తలిదండ్రులేకాదు, జమీలోని అబాల

# మాయ

గోపాలమూ విచారించేవారే.'

ఆమెకు విపరీతమైన ఘోషా. భర్తకు కోపం వచ్చినాసరే అతడికి అత్యంత ఆత్మీయులైన మిత్రులకు కూడా దర్శనమిచ్చేది కాదు. ఎన్నడూ పర పురుషుని కంటబడి ఎరుగదు. ఆ ఒక్క విషయంలోనే ఆమె భర్త అభిప్రాయానికి భిన్నంగా ప్రవర్తించింది. కడకు ఫోటోగ్రాఫర్‌చే ఫోటో తీయించడం కూడా ఆమె కిష్టంలేదు.

ఎప్పుడో, మాయాదేవికి పన్నెండేళ్ళ వయస్సులో వివాహమైంది. ఆ వివాహ సమయంలో తీసిన ఫోటోనుబట్టి ఇప్పటి ఆకృతి ఊహించి చిత్రించమంటాడు జమీందారు. అది సాధ్యమా? ఎందరెందరో చిత్రకారులు వస్తున్నారు. వందలకు వందలు గుమ్మరించి అత్యాశతో ఎదురు చూస్తున్నాడు జమీందారు. కాని ఒక్కటీ అతడికి సంతృప్తికరంగా లేదు. 'నా ఆకృతిని మీ కనుల ఎదుట నిలబెట్టే విద్యేమైనా లేదు. ఇలా జరుగుతుందని తెలిస్తే తప్పకుండా ఒక ఫోటో తీయించుకొనేదాన్ని' అని అంత్య దశలో విచారించింది మాయాదేవి అప్పుడిలో చనిపోతూ.

సుధాకర్ ఆలోచనలుపరిపరివిధాల పోయాయి. 'ఆమె పరిచారికే అంత అందంగా ఉంటే ఆమె ఇంకెంత సౌందర్యవతో! అయినా అందరు చిత్రకారులు చిత్రించలేనిది నేనుమాత్రం చిత్రించగలనా?' పై అంతస్తులో తన గదిలోకి వచ్చి ఆలోచనలో పడ్డాడు సుధాకర్. రాత్రి,ఉదయమూ పరీక్షగా చూడలేదుకాని ఆ గదులన్నీ అత్యంత రమణీయంగా, మనోహరంగా ఉన్నాయి. 'ఇవి మాయాదేవి నివసించినవి!' అనుకోగానే అతడికి ఒక్కసారి ఒళ్ళు జలదరించింది. అంత ప్రేమగా మెలగిన వారు భౌతికకాయం విడగానే ఇహలోక వాసులైన పూర్వాత్మీయుల నెలా విస్మరించ గలరో? హా! మాయా ప్రపంచం! ఎవరికి తెలుస్తుందీ మాయ!

ఆలోచనలతోనే రాత్రి ప్రారంభించిన చిత్రం పూరించసాగాడు. 'చక్కగా వస్తోంది!' అని తనకు తానే మురిసిపోయాడు. కాని ఆమెను మరొక్కసారి చూస్తే? ఆ నేత్రాలలోని కళనూ, వదనంలోని గాంభీర్యాన్నీ, విగ్రహంలోని నిండుదనాన్నీ మరొక్కసారి చూస్తేకాని పూర్తిగా చిత్రించడం అసంభవం. ఆమె కొక్కసారి కబురంపితే? బాగుండదేమో!

సాయంత్రం వరకూ చిత్రించి సాయంకాలం అలా పొలాలపైకిపోయి చల్లగాలిలో తిరిగివచ్చాడు. రాత్రి తిరిగి భోజనానంతరం చిత్రీకరణ మొదలు పెట్టాడు కాని, 'ఆమెను తిరిగి చూచే దెలా? అసలు మళ్ళీ పగలు కన్పించలే దేమిటి? బహుశః తన కా గది ఇచ్చినందుకు దివాన్జీ కోపపడ్డాడేమో! అందుకు భయపడి రావడంలేదా? లేక జమీందారు పరిచారికలు కూడ తప్పనిసరిగా ఘోషాలు పాటించాలా?' అనుకున్నాడు.

రాత్రి గదిలో ప్రక్కవేసి మంచినీరుంచి వెళ్ళిపోయాడు నౌకరు. అతడితో చెప్పబోయి తిరిగి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు సుధాకర్. 'సరే. ఆమేగదా చిత్రించమన్నది? చూచుకోవాలనుంటే తనే వస్తుంది' అనుకొని తలుపులు గడియవేసి దీక్షగా చిత్రానికి ఆఖరి మెరుగులు దిద్దసాగాడు. అలా ఎంతసేపు చిత్రించాడో అతడికే తెలియదు.

ఎక్కడో గడియారం ఠంగు ఠంగున రెండు కొట్టింది.

'హమ్మయ్యా! తిరిగి ఆమెను చూడక పోయినా పూర్తిగా చిత్రించగలిగాను' అనుకొంటూ కుంచె ప్రక్కనుంచి చేతులు విదిలించాడు. తృప్తిగా నిట్టూర్చుతూ వెనుకకూ, ప్రక్కకూ ఒక్కొక్క అడుగువేసి తలవంచుతూ అనేక కోణాలలో ఆ చిత్ర సౌందర్యాన్ని పరీక్షించి మురిసిపోతున్నాడు.

## నేనే రైతు!

కె. సభా

ఈ నేల
నా నేల
ఇదియె నా ప్రాణం!
ఈ భూమి
నా భూమి
ఇదియె నా జీవం!
నా స్వేద బిందువుల
నాని తడిసిన చేల
నవధాన్యములుపండు
నా పాతరలు నిండు!
ఏను లేకున్న చో
ఈ ఎడారులు బీళ్ళు.
కన్ను పొడిచిన నన్ను
సున్నమగు మీ బ్రతుకు!
నా గుండె రక్తాలు
నా గేటి చాళ్ళు.
అన్న మొసగే దాత
నన్న నేనే రైతు!

"సెభాష్!"

ఒక్కసారి గుండె అదిరిపోయాయి. ఎవరిదా కంఠం? చటాలున వెనుదిరిగి చూచాడు. ఆమె!

"చాలా బాగుంది. సాక్షాత్తూ నేను నిల్చున్నట్టే ఉంది."

"బయటనుంచి గడియ తీసేందు కేమైనా మార్గముందా?" అడిగాడు సుధాకర్ ఆశ్చర్యంగా.

"అలాగే అనుకోండి, మరి! చిత్రం పూర్తయిందా? ఇంకా మిగుల్చున్నాయా?" నవ్వుతూ అడిగింది.

"ఏమో, మీరే చూడండి!" చిరునవ్వుతో ఒక కుర్చీలో కూర్చున్నాడు.

ఆమె ఉత్సుకతతో చిత్రం పరీక్షిస్తున్నది! ఆమెను అతడు పరీక్షిస్తున్నాడు. అదే వేషం. తెల్లని మల్లెపూవు వంటి వస్త్రాలు. సిగలో మల్లెపూలు. ఒక్క నగైనా లేదు. పెద్ద కుంకుమ బొట్టు. అవే అగ్నిసంకాశమైన నేత్రాలు. తిరని అశాంతితో తీక్ష్ణతతో కలవరపెట్టే నేత్రాలు! వేషం చూచి పరిచారికనుకోవాలా లేక ఉన్నత వంశానుగుణమైన ఆ రూపురేఖలను బట్టి జమీందారి కుటుంబంలోని స్త్రీ అని నిర్ణయించాలా? జమీందారు కుటుంబంలోనిది అంత సాధారణ వేషం ధరించటానికి వీలులేదు. ఇష్టమైనా, కాకపోయినా తన వేషభాషలతో తన అంతస్తును నిలబెట్టాలి. పోషనేమో నగలు ధరించకపోవటం! కాకుంటే ఎంత బీదవాళ్లయినా అంతకు తగిన నగలుంటాయి. అసలామె ప్రవర్తనే వింతగా ఉంది. అంతరాత్రివేళ అందరు నౌకర్లుండగా తనకే అతిథి మర్యాద బాధ్యతలున్నట్టు నదురూ బెదురూ లేకుండా తనను అన్ని అంతస్తులు దాటించి పైకి తీసుకువచ్చింది. అంతకు ముందే ఆ నిశీథంలో రైల్వే స్టేషన్‌లో ఒంటరిగా కన్పించింది. తాను తిరిగి వచ్చే సరికే అప్పుడే ఎప్పుడో ఇల్లు జేరిందో, ఆవరణలో నిశాచరిలా విహరిస్తున్నది. తొణుకూ బెణుకూ లేకుండా దగ్గర కూర్చొని కబుర్లు చెప్పింది. తెల్లవారు ఝాము వరకూ తన చుట్టూ తిరుగుతూనే ఉంది. మళ్లీ ఇప్పుడూ అదే టైము. రాత్రి రెండు గంటల టైములో నిస్సంకోచంగా తన గదికి వచ్చింది. పగలు మాత్రం ఎక్కడా కన్పించ లేదు. శంకించవలసినదే!

"చాలా బాగుంది. చాలా త్వరగా కూడా పూర్తి చేశారు." ఆ కంఠం విని ఆలోచనలతో ఉన్న అతడు "చిత్తం" అంటూ లేచి నిల్చున్నాడు.

"పగలు ఒక్కసారి కన్పిస్తారేమో, మాట్లాడదామనుకున్నాను."

"వీలుపడలేదు."

"ఇంతకూ తమరు జమీందారుగారికి..."

"ఏమౌతాననా? తమ కనవసరం ఆ ఆరాలన్నీ."

"చిత్తం... అయితే నాకీ గదిచ్చారేమిటి?"

"ఏం?"

కంఠంలో అదే తీవ్రత! కన్నులలో అదే తీక్ష్ణత! సందేహం లేదు. తప్పకుండా జమీందారు చెల్లెలో, మరదలో అయ్యుంటుంది. లేకపోతే అంత అధికార దర్ప మెక్కడినుంచి వస్తుంది?

"ఏం, ఎందుకా సందేహం?" తిరిగి రెట్టించింది.

"జమీందారుగారికి కోసం వస్తుందనీ..."

"ఎవరన్నారు? ఇచ్చిన దానను నేను!" శరీరం జలదరింపజేసే కంఠస్వరం.

"చిత్తం."

"రేపు రాగానే జమీందారుగారికి ఇది చూపండి. ఇంత గొప్ప చిత్రకారుడికి మంచి బహుమానం లభిస్తుంది. మైమరిచిపోతారు. వస్తాను మరి." శరవేగంతో వెళ్లిపోయింది.

ఆపాగద్దకు ఉబ్బితబ్బిబ్బైపోయాడు సుధాకర్. 'బహుమానం లభిస్తుందట! ఈ చిత్రానికే ఇంత ఇద్దైతే ఇక అసలు జమీందారిణి చిత్రం గీస్తే ఎంత ఘనతో!' అనుకొంటూ తృప్తిగా నిద్రపోయాడు.

మర్నాడు ఉదయం కాలకృత్యాలు ముగించుకుని తన గదిలో కూర్చున్నాడు సుధాకర్. చిత్రానికి మెరుగు పెట్టకుండా ఒక వేర కస్తే, తర్వాత ఏం చెయ్యాలా అని ఆలోచిస్తున్నాడు. ఒక అరగంట అలా బయటకు చూస్తూ నిల్చున్నాడు. కిటికీలోంచి. కారు హారన్ వినిపించింది సమీపంలో. వెంటనే దివాణంలో కలకలం రేగింది. నౌకర్లందరూ అటూ ఇటూ పరుగులెత్తసాగారు. నలుగురైదుగురు కారుకు ఎదురేగారు. ఆకుపచ్చని కారు ఉదయభానుని బంగారు కిరణాలతో మిలమిల మెరుస్తూ గేటులోంచి దూసుకువచ్చి కాంపౌండులో ఆగింది.

డ్రైవరు దిగి, తలుపుతీసి, పట్టుకోగా ఆజానుబాహుడైన యువకుడు దిగాడు కారులోనుంచి. అతడే జమీందారు! కారు దిగుతూనే అతడు దివాన్జీమీదకు దృష్టి బరిపాడు. జమీందారు పరోక్షంలో జరిగిన విశేషాలను విన్నవించుతూ వెనుకనే నడుస్తున్నాడు దివాన్.

'పాపం! అందంగానే ఉన్నా వాడిపోయినట్లున్నాడు. బెంగ కాబోలు!' అని సుధాకర్ తలపోస్తూ ఉండగానే ఒక నౌకరు పరుగు పరుగున వచ్చాడు "జమీందారు బాబు తమర్ని పిలుస్తున్నా" రంటూ. తడబడే అడుగులతో అతని వెనుకనే నడిచాడు సుధాకర్.

హాల్లో పట్టు పరుపుల సోఫాలో ఆసీనుడై ఉన్నాడు, జమీందారు నిప్పులు చెరగుతూన్న నేత్రాలతో. చుట్టూ దివానూ, నౌకర్లూ చేతులు నులుపుకుంటూ నిల్చున్నారు. నమ్రతగా వెళ్లి నమస్కరించాడు సుధాకర్.

"ఎవరు మీరు?" తీవ్రంగా అడిగాడు జమీందారు.

చెప్పుకున్నాడు సుధాకర్.

"ఎవరి అనుమతితో తమరా పై అంతస్తులకు వెళ్లారు? నా ఇంట్లో అతిథి అభ్యాగతులకు ఆదరణ లోప మేమీ ఉండదు. కాని అది ఆధారం చేసుకొని నా నియమాలనే ఉల్లంఘించడం నేను సహించలేనిది. చిత్రం విషయం ఆధారంగా


**నెర్వోటాల్**

నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 జౌ సీసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్,

విజయవాడ-2.

**మంచి రహస్యం**

గ్లోరియా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును, ముఖంలో ముదిరియున్న పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును వెల రూ 1·75. అన్ని షాపుల్లో దొరుకును.

JANITA PRODUCTS, ELURU, A.P.

**మంచి పుస్తకాలు**

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- రూ 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు........ రూ 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు.......... రూ 3-50.
*ఆమ్మక రహస్యాలు*:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు. రూ. 6-00
*ఉద్యోగదర్శిని*:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ.5-00
*ఆత్మజ్ఞానము*:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర.

**నిద్రలో మూత్ర విసర్జన**
**మూత్రాశయపు మంట**

35 సం. పైబడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో నిర్వీర్యులై దౌర్బల్యముతో నుందురు. వెన్నుపోటు, కీళ్ళనొప్పులు, బాధతోకూడిన మూత్రవిసర్జన, రాత్రి లేక పగలు తరచుగా మూత్రము విడచుట, కాళ్ళ నొప్పులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. చలి జ్వరము గూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. నుండి యీ మూత్రాశయపు వ్యాధులకు వేలకొలది రోగులు సిస్టెక్స (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణమునిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా ఫలిత చేకూరనిచో వైద్యుని సంప్రదించండి.

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

## ఉగాది నవలల పోటీ

## రు 2,500 లు బహుమతులు

శోభకృతు సంవత్సరారంభసమయంలో కూడా నవలల పోటీ నిర్వహించాలని సంకల్పించాము. రచయితలకు, రచయిత్రులకు ఇతోధికమైన ప్రోత్సాహం ఇవ్వడానికి నిశ్చయించాము.

శోభకృతు ఉగాది నవలల పోటీలో గెలుపొందే నవలలకు ఈ దిగువ పేర్కొన్న విధంగా బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము :

మొదటి బహుమతి రు 1,500 లు

రెండవ బహుమతి రు 600 లు

మూడవ బహుమతి రు 400 లు

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు ఇవి :

1. రచన 250 అరఠావు కాగితాలకు మించరాదు.
2. సిరాతో, కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలుకాక స్వీయ రచనలు మాత్రమే పోటీకి పంపాలి.
6. బహుమతిపొందని రచనలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలను, ప్రచురణార్హం కాని రచనలను త్రిప్పి పంపగలము.
8. పోటీకి పంపే రచనలను 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.
9. కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

**ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరితేది**

**1963 జనవరి 31**

*రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందజేయాలని అర్థిస్తున్నాము.* —ఎడిటర్

## మాయ

చేసుకుని దివాణంలోకి ఈ విధంగా రాకపోక లెక్కువైపోయాయి." బహుదూర ప్రయాణంలో బడలిఉన్నాడేమో! అతడి దూకుడు కెక్కడా అంతులేకుండా ఉంది.

"క్షమించండి. నేను చిత్రకారుడినే కాని ఆ విధంగా మోసంచేసే వాడిని మాత్రం కాదు. పట్నంలో బ్యాంకి ఏజెంటును. స్వగ్రామం వెళ్లి మొన్న సాయంత్రం తిరిగివస్తున్నాను. ఇక్కడ నది దాటుతుండగా పడవ సరంగు చెప్పాడు మాయాదేవి గారి చిత్రంగీయాలని. కాని పిలువని పేరంటమని నేను రాలేదు. స్టేషనుకు వెళ్ళేసరికి రైలుదాటిపోయింది. మళ్లీ తిరిగి నిన్న రాత్రిగాని నాకు బండిలేదు. అనేకులు గియ్యలేని ఆ మాయాదేవి గారి చిత్రం సాధ్యమైతే ఆ విరామసమయంలో గీసి తమకు తృప్తి కలిగించవచ్చనే ఆశతో వచ్చాను కాని ధనాశతో కాదు. ఆ రాత్రి పదకొండు గంటలకు నేను వచ్చేసరికి అందరూ నిద్రలో ఉన్నారు. ఆ అమ్మగారెవరో గేటుదీసి స్వయంగా నన్నాలంబస్సుకు తోడ్కొని పోయారు."

జమీందారు కనుబొమలు చిట్లించాడు. "అంతగొప్ప చిత్రకారుడివా! అయినా ఎవరా అమ్మగారు? ఇది ఇప్పుడే తేలాలి. నా మాయ నివసించిన గదిలో మరొకళ్ళు అడుగెట్టడమా?" తీక్ష్ణంగా గుమాస్తా దిక చూచాడు. యజమాని కళ్లలోనే అతడి ఆజ్ఞను చదివేసి పరుగెత్తాడు గుమాస్తా లోనికి.

ఇంట్లోని పరివారమంతా హాల్లోకి వచ్చారు. "ఎవరిందులో మీకు పైన బస ఇచ్చినది?" సూటిగా ప్రశ్నించాడు జమీందారు.

సుధాకర్ ఒక్కసారి తలయెత్తాడు. జమీందారు కుటుంబమంతా ఒకదెస నిల్చుని వింతగా చూస్తున్నారు. వారిలో అసలు యువతులే లేరు! తల విదిలిస్తూ మరో దిక్కుకు చూచాడు. దాసదాసీలంతా నిలబడి ఉన్నారు. వారిలోనూ లేదా యువతి!

"వీరిలో ఆమె లేరు" అన్నాడు మెల్లగా సుధాకర్.

"ఇంతకుమించి మా దివాణంలో ఇక ఎవరూ లేరే?" ఆశ్చర్యంగా అడిగాడు దివాన్.

"డామిట్!" కోపంగా కాలు తన్నుతూ లేచాడు జమీందారు. "ఇందులో ఏదో మోసముంది. అసలు నువ్వెవ్వరు? ఎలా వచ్చావ్ లోపలికి?"

"అయితే తమరు నన్ను శంకిస్తున్నారన్న మాట?" సుధాకర్ కూడ నిర్మొహమాటంగానే సూటిగా ప్రశ్నించాడు. "ఆ యువతి వీరిలో లేరు. కాని తమరు పైకి దయచేస్తే ఆమె ఎవరో తెలుసుకోగలరు. తమరు వచ్చేవరకూ కాలక్షేపంగా నేనామె చిత్రం గీశాను."

వడివడిగా జమీందారు మెట్లు పైకురికాడు. ఒక్కొ అంగకు రెండేసి మెట్లు చొప్పున దూకేస్తున్నాడు. వెనుకనే పరివారమూ, సుధాకర్ అనుసరించారు.

'విగతజీవియైనా ఆ భార్యపై ఎంత ప్రత్యేకాభిమానం? ఆమె ఎంత అదృష్టవంతురాలు!' అనుకొన్నాడు సుధాకర్, అంతటి అవమానకర పరిస్థితిలోనూ.

"ఏదీ? ఆ చిత్రం చూపండి?" గది దద్దరిల్లేలా అరిచాడు జమీందారు.

మెల్లగా చిత్రం దగ్గరకు నడిచి తెర తొలగించాడు సుధాకర్.

"మాయాదేవి!" అందరూ ముక్తకంఠంతో ఆశ్చర్యంగా ఉచ్చరించిన ఆ శబ్దానికి ఆ భవనమే కాదు, ఆ జమీయే దద్దరిల్లింది. సుధాకర్ గుండెలు కూడా దద్దరిల్లి దడదడలాడాయి. గజగజ వణికిపోసాగాడు.

"మాయా, మాయా!" చిత్రాన్ని గుండెలకు హత్తుకొని విలపిస్తూనే ఉన్నాడు జమీందారు.

సుధాకర్ తన సూట్‌కేస్‌తో గబగబా మేడ దిగి అదిరే గుండెలతో, తడబడే కాళ్లతో, చలించే కనులతో నడక సాగించాడు, 'మాయ! మాయ!' అని గొణుక్కుంటూ.

★